**3 వ పాఠము**

**దేవుని స్వభావము మరియు ఆయన గుణ లక్షణములు**

**కంఠత వాక్యము : 2 వ దినవృత్తాంతములు 29 : 11**

యెహోవా, భూమ్యాకాశములందుండు సమస్తమును నీ వశము. మహాత్మ్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందియున్నవి; యెహోవా, రాజ్యము నీది, నీవు అందరి మీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొని యున్నావు.

**I పరిచయము:**

నేటి ప్రపంచములో అనేక మంది దేవుళ్ళు కలరు. దేవుని గూర్చి అనేకమైన ఉద్దేశ్యములు కలవు. అయితే, పరిశుద్ధ గ్రంథం మాత్రమే నిజమైన దేవుని బయలుపరుచుచున్నది. " దేవుడు ఉన్నాడు " అని పరిశుద్ధ గ్రంథము నిరూపించవలెనని ఎప్పుడును ప్రయత్నించదు కానీ " ఆది యందు దేవుడు భూమాయాకాశములను సృజించెను " ( ఆది. కా. 1 : 1 ) అని ప్రకటించుచున్నది.

అ. కీర్తన 89 : 7 - 8 దేవుని ఏమని వర్ణించుచున్నది?

---

ఆ. దేవుడు ఒక్కడే అన్న సత్యమును తెలియపరచుటకు యెషయా 43 : 10 లో ఏమని ప్రకటించబడినది ?

---

ఇ. ఇతరులకు దేవుడు పంచి ఇవ్వండి ఏది ( యెషయా 42 : 8 )

---

**II దేవుని తెలుసుకొనుటయందు గల ప్రాముఖ్యత :**

అ. దేవుని తెలుసుకొనుటకు యేసు దేనితో పోల్చినాడు ( యోహాను 17 : 3 )?

---

ఆ. జ్ఞానము, శౌర్యము, ఐశ్వర్యమును బట్టి కాక మనుష్యుడు దేనియందు అతియశయించవలెను( యిర్మీయా 9 : 24 )?

---

**III ఒక మనుష్యుడు దేవుని ఎలా తెలుసుకొనవచ్చును ?**

అ. దేవుని తెలుసుకొను విధానము ఏమని యేసు చెప్పెను ( యోహాను 14 : 9 - 10 )?

---

ఆ. క్రీస్తును గూర్చి కొలస్సి 2 : 9 లో అపొస్తలుడైన పౌలు ఏమని చెప్పెను ?

---

ఇ. " దేవుడు తన కుమారుని ద్వారా మనతో మాట్లాడెను"ని హెబ్రీ గ్రంథకర్త చెప్పుచు యేసును గూర్చి ఏమని వర్ణించెను ( హెబ్రీ 1 : 3 )?

---

**IV దేవుని గుణలక్షణములు:**

గుణాలక్షణములనగానేమి?

అ. ఒక వ్యక్తి యొక్క స్వాభావిక లక్షణము లేక గుణమును " గుణలక్షణము" అని చెప్పవచ్చును. దేవుని వ్యక్తిత్వమును గూర్చి పరిమితమైన జ్ఞానము సంపాదించుటకు ఆయన గుణలక్షణముల అధ్యయనము ఉపయోగపడును. కొన్ని సంగతులు మానవుల అవగాహనకు కష్టతరంగా ఉన్నను దేవుని గూర్చిన అభిప్రాయం సాధ్యమైనంతమట్టుకు నిజమైనదిగ ఉండవలెను.

దేవుని గుణాలక్షణములలో కొన్ని :

1 పరిశుద్ధత
2 నీతి, న్యాయము
3 సార్వభౌమాధికారం
4 నిత్యత్వము
5 మారనివాడు
6 సర్వమునెరిగినవాడు
7 సర్వాంతర్యామి
8 సర్వశక్తిమంతుడు
9 ప్రేమ
10 సత్యము
11 దయ

ఆ. దేవుని గుణలక్షణములు : నిర్వచనము :

* ఇవ్వబడిన వాక్యమును చదివి దేవుని గుణాలక్షణముగల భాగమును వ్రాయుము.
* వ్యక్తిగత జీవితమునకు సదరు గుణలక్షణము ఏ విధముగా అన్వయించుకొనవచ్చునో అర్థము చేసికొని వ్రాయుము.

1 పరిశుద్ధత :

" దేవుడు సంపూర్ణముగా పరిశుద్ధుడు, నిర్దోషమైనవాడు. ఆయనలో ఎటువంటి అపవిత్రతయైనను,మచ్చయైనను లేదు" అని ఆయన గుణాలక్షణమైన పరిశుద్ధత మనకు తెలియజేయును.

అ. నిర్గమ 15 : 11 ____________________

ఆ. కీర్తన 99 : 9 ____________________

దేవుడు పరిశుద్ధుడు గనుక మనమును పరిశుద్ధులముగా ఉండవలెనని 1 పేతురు 1 : 16 లో ఉద్బోధించబడినది. దేవుని కొరకు పాపము నుండి వేరు చేయబడి జీవించవలెను. అవినీతి లోకములో దేవుని ప్రతిబింబముగా మన జీవితములు ప్రకాశించవలెను.

వ్యక్తిగత అన్వయము

____________________

____________________

2 నీతి న్యాయములు :

" నీతి"  " న్యాయము " అను పదములు క్రొత్త నిబంధన ఆదిమ గ్రీకు భాషలో ఒకే పదము 'dikaiosune ' నుండి ఉద్భవించినవి. అ పదము యొక్క అర్ధము " న్యాయము"
దేవుని స్వభావము మరియు ఆయన క్రియల మధ్య గల సరియైన పోలిక ( సమతుల్యత ) ను " నీతి " అని చెప్పవచ్చును.
అ. కీర్తన 119 : 137 ప్రకారం దేవుని నీతి దేనియందు కనపరచబడును ?

______________________________________________

ఆ. దేవుని నీతి న్యాయములు దేనికి ఆధారములు ( కీర్తన 89 : 14 ) ?

______________________________________________

* దేవుని నీతి న్యాయముల ప్రమాణమును మానవ నీతి న్యాయముల ప్రమాణముతో సరిచూడుము.

వ్యక్తిగత  అన్వయము:

______________________________________________

______________________________________________

3 . సార్వభౌమాధికారం : 1  పరిశుద్ధత :
" దేవుడు సంపూర్ణముగా పరిశుద్ధుడు, నిర్దోషమైనవాడు. ఆయనలో ఎటువంటి అపవిత్రతయైనను,మచ్చయైనను లేదు" అని ఆయన గుణాలక్షణమైన పరిశుద్ధత మనకు తెలియజేయును.
అ. నిర్గమ 15 : 11 ______________________________________________

ఆ. కీర్తన 99 : 9 ______________________________________________

దేవుడు పరిశుద్ధుడు గనుక మనమును పరిశుద్ధులముగా ఉండవలెనని 1 పేతురు 1 : 16 లో ఉద్బోధించబడినది. దేవుని కొరకు పాపము నుండి వేరు చేయబడి జీవించవలెను. అవినీతి లోకములో దేవుని ప్రతిబింబముగా మన జీవితములు ప్రకాశించవలెను.

వ్యక్తిగత అన్వయము

______________________________________________

______________________________________________

4 నిత్యత్వము:

దేవుడు నిత్యము ఉన్నవాడు గనుక ఆయన లేని సమయమంటూ లేదు. ఆయనకు ఆదియును అంతమును లేదు.

అ. యెషయా 44 : 6

______________________________________________

ఆ. యెషయా 43 : 13

______________________________________________

దేవుడు నిత్యము ఉన్నవాడు గనుక కాలము ఆయనకు హద్దు విధించలేదు. ఆయన ఎల్లప్పుడూ ఉన్నవాడు గనుక ఆయన భూత, వర్థమాన, భవిష్యత్కాలము చూచువాడు. మన జీవితములకు ఏది సరియైనదో ఆయనకు

సరిగా తెలియును. అందువలన మనము మన జీవితములో ప్రతి సందర్భములోను ఆయనయందు నమ్మికయుంచవలెను.

వ్యక్తిగత అన్వయము:

______________________________________________

______________________________________________

5 మారని దేవుడు :

దేవుడు తన స్వభావమును, ఉద్దేశ్యమును ఎన్నడును మార్చుకొనడు.

అ. మలాకి 3 : 6 ______________________________________

______________________________________________

ఆ. హెబ్రీ 6 : 17 - 18 ___________________________________

______________________________________________

తనయందు నమ్మికయుం చిన వారికొరకు దేవుడు చేసిన వాగ్ధానములు అనేకము పరిశుద్ధ గ్రంథమునందు పొందుపరచబడియున్నవి. ఆయన తన వాగ్ధానముల విషయమై మాట తప్పునివాడని మనము నమ్మవలెను.

వ్యక్తిగత అన్వయము:

______________________________________________

______________________________________________

6 సర్వమునెరిగిన దేవుడు :

దేవునికి వర్థమాన, భవిష్యత్తులు అన్ని తెలియును. ఆయనకు తెలియనిదేదియు లేదు గనుక ఆశ్చర్యము కలిగించు విషయములు ఆయన దృష్టిలో ఏమియు లేవు.

అ. యోబు 34 : 21

______________________________________________

______________________________________________

ఆ. కీర్తన 139 : 1 - 6

______________________________________________

______________________________________________

7 సర్వాంతర్యామి :

ఈ విశాల విశ్వంలో ప్రతి చోటను దేవుడు ఉన్నాడు.

అ. సామతెలు 15 : 3 ___________________________________

______________________________________________

ఆ. కీర్తన 139 : 7 - 12 __________________________________

______________________________________________

సృష్టియంతటిలో దేవుడు ఉన్నాడు గనుక ఆయన దృష్టి నుండి దాగియుండవచ్చును అనుకొనుట అవివేకము. ఆయనయందు విశ్వాసముం చువారు అన్ని సమయములందును ఆయన ప్రత్యక్షతను అనుభవించవచ్చును మరియు ఆయనతో నడచుట వలన కలుగు ఆశీర్వాదములను కూడా ప్రత్యక్షంగా చూడవచ్చును.

వ్యక్తిగత అన్వయము:

______________________________________________

______________________________________________

8 సర్వశక్తిమంతుడు :

దేవుడు సర్వశక్తిమంతుడు. ఆయనకు అసాధ్యమైనది ఏదియు లేదు.

అ. యిర్మీయా 19 : 32 - 17 ______________________________________________

______________________________________________

ఆ. ప్రకటన 19 : 16 ______________________________________________

______________________________________________

ఈ క్రింది పేర్కొనబడిన వాటియందు దేవుని సర్వశక్తిత్వమును చూడవచ్చును:
* సృష్టించుటకు ఆయనకు గల శక్తి ( ఆది.కా. 1 : 1
* మహత్తుగల మాట చేత సమస్తమును నిర్వహించుచున్నాడు ( హెబ్రీ 1 : 3 )
* మన యెడల దేవుని కృప, భద్రత ( కీర్తన 37 : 23 - 24 )
" భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను. దిగులు పడకుము నేను నిన్ను బలపరతును. నీకు సహాయము చేయువాడను నేనే. నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందును " ( యెషయా 41 : 10 ) అను ఈ వాక్య భాగము ద్వారా నీవు దేవుని సర్వశక్తిత్వమును గూర్చి ఏమి నేర్చుకొంటివి ?

వ్యక్తిగత అన్వయము:

______________________________________________

______________________________________________

9 ప్రేమామయుడు:

దేవుడు ప్రేమయైయున్నాడు. ఆయన ప్రేమ బేషరతు ప్రేమ. ఆయన ప్రేమ వ్యక్తి యొక్క లక్షణములు
లేదా యోగ్యతను బట్టి ఉండదు.
అ. యోహాను 3 : 16 ______________________________________________

______________________________________________

ఆ. రోమా 5 : 8 ______________________________________________

______________________________________________

ఒకని క్రియల ద్వారా ప్రేమ వ్యక్తీకరించబడును. అందుకు దేవుడే ఉదాహరణ. పాపమెరుగని యేసు క్రీస్తును మన కొరకు సిలువకు అప్పగించుట ద్వారా దేవుడు మన పట్ల తన ప్రేమను వెల్లడిచేసియున్నాడు ( 2 కొరింథీ 5 : 21 )

వ్యక్తిగత  అన్వయము:

10 సత్యవంతుడు :
మన దేవుడు మాత్రమే సత్యవంతుడైన దేవుడు.
అ. కీర్తన 31 : 5

ఆ. కీర్తన 117 : 2

" ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు. అందును బట్టి ఆయన మాటలలో నీతిమంతుడుగా తీర్చబడునట్లు ఆయన వ్యాజ్యమాడునప్పుడు గెలుచును"
( రోమా 3 : 4 )
ఈ వాక్య భాగమును బట్టి దేవుని (మాటను ) వాక్యమును అందులోని సత్యమును నీవు ఏ విధముగా చూచెదవు ?

వ్యక్తిగత  అన్వయము:

11 దయామయుడు :
ఆయన చిత్తమును వ్యతిరేకించిన వారి పట్ల ఆయన చూపిన కనికరమునుబట్టి దేవుని దయ మనకు విశదపరచబడుచున్నది.
అ. కీర్తన 145 : 8 - 9

ఆ. కీర్తన 130 : 3 - 4

దేవుని కరుణాసంపన్నత పాపులమైన మన పట్ల ఆయన చూపిన దయను బట్టి అర్థమగుచున్నది. మనము మన అపరాధములచే చచ్చినవారమైయుండినప్పుడు సయితము ఆయన మనయెడల తన ప్రేమ చూపించెను. మరియు తన కృప చేత మనలను రక్షించెను.(ఎఫెసీ 2 : 4 - 5 )

వ్యక్తిగత  అన్వయము:

**V పాఠ్యాంశము యొక్క అన్వయము :**

ఈ పాఠములో మనము దేవుని గుణలక్షణములను చదివియున్నాము. పాఠ్యాంశపు వెలుగులో ఈ క్రింది ప్రశ్నలకు

జవాబు వ్రాయుము:

అ. మన ప్రార్థనలు ఏ విధముగా ప్రభావితమవును?

---

---

ఆ. నీ జీవితములో ఈ క్రింది పేర్కొనిన శోధన ఎదురైనప్పుడు ఏ విధముగా స్పందించెదవు?

i ఆత్మీయులు మరణించినప్పుడు ?

---

ii ప్రమాదవశాత్తు నీవు అంగవికలుడవైనయెడల ?

---